క్లుప్తంగా

ఇంటర్ పరీక్షల పరిశీలన



బాలికల జూనియర్ కళాశాలలోని పరీక్ష హాలులో తనిఖీ చేస్తున్న డీఐఈవో సత్యనారాయణరెడ్డి

అమలాపురం టౌన్: అమలాపురం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ క్వార్టర్లీ పరీక్షలను డిస్ట్రిక్ట్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి(డీఐఈవో) సత్తి వీర వెంకట సత్యనారాయణరెడ్డి బుధవారం పరిశీలించారు. విద్యార్థులు పరీక్ష రాస్తున్న సమయంలో పరీక్ష హాలులోకి వెళ్లి తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ క్వార్టర్లీ పరీక్షలు బుధవారంతో ముగిశాయని డీఐఈవో సత్యనారాయణరెడ్డి తెలిపారు. డీఐఈఓ వెంట అమలాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కవల కోటిలింగం, కళాశాల పరీక్షల నిర్వహణాధికారి జె.శాంతాకుమారి ఉన్నారు.

విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు మృతి



శ్రీరామబాబ్జి (ఫైల్)

అల్లవరం: విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు కుడుపూడి శ్రీరామబాబ్జి(70) అమలాపురంలోని చిరంజీవి ఎమర్జెన్సీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. గత నెల 26న ఆయన పేరూరు విశ్వేశ్వర అగ్రహారం వద్ద ప్రమాదవశాత్తు మోటారు సైకిల్‌పై నుంచి పడిపోయారు. ప్రమాదంలో శ్రీరామబాబ్జికి తీవ్ర గాయాలు కావడంతో అమలాపురం చిరంజీవి ఎమర్జెన్సీలో చికిత్స పొందుతూ మంగళవారం తుది శ్వాస విడిశారు. శ్రీరామబాబ్జి మృతికి ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు సంతాపం తెలియజేశారు.

ఈ నెల 25, 26 తేదీల్లోనూ సెలవులివ్వాలి

అమలాపురం టౌన్: పట్టణంలో ఈ నెల 25న జరిగే దసరా మహోత్సవాల ఊరేగింపులను దృష్టిలో పెట్టుకుని ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాలు 25, 26 తేదీల్లోనూ సెలవులు ఇవ్వాలని పట్టణ ప్రైవేటు స్కూళ్ల బస్సుల డ్రైవర్లు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు జిల్లా ప్రైవేటు స్కూళ్ల బస్సుల డ్రైవర్ల సంఘం అధ్యక్షుడు దూలం తాతబ్బాయి ఆధ్వర్యంలో గత సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోనూ వినతి పత్రం అందించామన్నారు.

రావూరి భరద్వాజ వర్ధంతి



భరద్వాజ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సంఘ ప్రతినిధులు

అమలాపురం టౌన్: జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత రావూరి భరద్వాజ్ వర్ధంతి కార్యక్రమం జిల్లా చేతి వృత్తుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు దేవాదుల సూర్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో స్థానిక సంఘ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. తొలుత భరద్వాజ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భరద్వాజ రాసిన కవితలు, కావ్యాలు సమాజాన్ని మేలుకొలిపాయని సూర్యనారాయణమూర్తి అన్నారు. కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి గున్నేపల్లి భీమశంకరం, సినీ నటుడు డీఎస్ఎన్ కుమార్, షేక్ కరీముల్లా బాబా, ముసుకూరి ఏసుబాబు, దంగేటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై దాడి

ముమ్మిడివరం: మండలంలోని రాంజీ నగర్‌లోని ఓ భవనంలో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై స్టేషన్ హౌస్ ఆఫీసర్ జి.బైరవ స్వామి ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేసి ఏడుగురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.7,910 నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టుకు తరలించినట్లు ఎస్‌హెచ్‌ఓ బైరవస్వామి తెలిపారు.



గోదశివారిపాలెంలో అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చిన విజయదుర్గమ్మ



చినగాడవిల్లిలో ప్రత్యేక అలంకరణలో వైష్ణవిదుర్గ



సన్నవిల్లిలో నగదు అలంకరణలో కనకదుర్గ అమ్మవారు



అన్నపూర్ణాదేవిగా దర్శనమిస్తున్న అమలాపురం శ్రీదేవి అమ్మవారు



పడవలరేవులో రాజమాతంగి అలంకరణలో లలితాదేవి



గోపాల్‌నగర్‌లో ప్రత్యేక అలంకరణలో శారదాదేవి

అమ్మవారి ఆలయాల్లో ఆధ్యాత్మిక శోభ

గ్రామాల్లో ఘనంగా దసరా ఉత్సవాలు

ముమ్మిడివరం: దసరా శరన్నవరాత్ర ఉత్సవాల సందర్భంగా అమ్మవారి ఆలయాల్లో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. గ్రామగ్రామాన దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. మహిళలు సామూహిక కుంకమ పూజలు నిర్వహిస్తున్నారు. మండలంలోని గోదశివారిపాలెంలో విజయదుర్గమ్మవారు అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఉప్పలగుప్తం: మండలంలోని చినగాడవిల్లిలో కొలువై ఉన్న వైష్ణవిదుర్గ అమ్మవారి ఆలయం వద్ద బుధవారం అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. సన్నవిల్లిలో నాలుగో రోజు కనకదుర్గమ్మను మహాలక్ష్మి అవతారంలో అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

అమలాపురం టౌన్: స్థానిక శ్రీదేవి మార్కెట్‌లోని శ్రీదేవి అమ్మవారి ఆలయంలో అమ్మవారు, వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలోని వైష్ణవీ కనకదుర్గ ఆలయంలో అమ్మవారు అన్నపూర్ణదేవీగా అలంకృతమై భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారు శ్రీలలితా త్రిపుర సుందరీ దేవిగా అలంకృతమై దర్శనమిచ్చారు. పట్టణంలోని పలు వీధులు, కాలనీల్లో ఉన్న దాదాపు 31 కనకదుర్గ ఆలయాల్లోనే కాకుండా శరన్నవరాత్రి ఉత్సవాల కోసం అమ్మవారిని నిలబెట్టిన 18 చోట్ల దసరా పూజలు వైభవంగా జరుగుతున్నాయి.

యానాం: స్థానిక పడవలరేవు వీధిలో కొలువైన లలితాదేవి అమ్మవారు బుధవారం రాజమాతంగి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. గోపాల్‌నగర్‌లో శ్రీశారదాదేవి అమ్మవారు రాజమాతంగిగా ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు. దొమ్మేటిపేటలో కనకదుర్గాదేవి ఆలయంలో చండీ హోమం నిర్వహించారు.

గురుకులాల్లో ఎమ్మెల్సీ ఆకస్మిక తనిఖీ



బాలికల గురుకులం ప్రిన్సిపాల్ నీలిమతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ సూర్యనారాయణ

అల్లవరం: మండలంలోని గోడిలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకులాన్ని ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల చేత టాయిలెట్లు కడిగిస్తున్నారని, బాడీ మసాజ్‌లు చేయించుకుంటున్నారని కొందరు విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు బుధవారం ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ నేపథ్యంలో బాలికల గురుకులాన్ని ఎమ్మెల్సీ సూర్యనారాయణ సందర్శించి విద్యార్థుల ఆరోపణలపై ప్రిన్సిపాల్ నీలిమను నిలదీశారు. కొందరు విద్యార్థులు కావాలనే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారంటూ ప్రిన్సిపాల్ నీలిమ బదులిచ్చారు. అనంతరం బాలుర గురుకులాన్ని సందర్శించి ప్రిన్సిపాల్ శ్యామ్‌బాబుతో మాట్లాడారు. ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకుని రావాలని సూచించారు. ఎమ్మెల్సీ వెంట కుడుపూడి త్రినాథ్, కడలి దుర్గాకృష్ణ, యనమదల కరుణాకర్ ఉన్నారు.

ఉత్సవ కమిటీలు బాధ్యత తీసుకోవాలి

డీఎస్పీ అంబికా ప్రసాద్



దసరా ఉత్సవాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలిస్తున్న డీఎస్పీ అంబికాప్రసాద్

అల్లవరం: దసరా ఉత్సవాలు పురస్కరించుకుని ఉత్సవమూర్తిల ఊరేగింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా దసరా ఉత్సవ కమిటీలు బాధ్యత తీసుకోవాలని డీఎస్పీ అంబికాప్రసాద్ అన్నారు. బోడసకుర్రులోని దొమ్మేటి వారి మేడలో బుధవారం ఏడుపాలేల పెద్దలతో బుధవారం సమావేశమయ్యారు. దసరా ఉత్సవాలు సజావుగా జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ హరీష్‌కుమార్, మాజీ సర్పంచ్ దొమ్మేటి శ్యాంప్రకాష్, మొయిల గణపతి, దొమ్మేటి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

న్యూసెన్స్ కేసులో 9 మందికి జైలు

తాళ్లరేవు: మండలంలోని పి.మల్లవరం గ్రామ పంచాయతీ పత్తిగొంది గ్రామానికి చెందిన 9 మందికి న్యూసెన్స్ కేసులో జైలు శిక్ష విధించినట్లు కోరంగి ఎస్ఐ పి.శ్రీనివాసకుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన నక్కా నాగరాజు, నక్కా దుర్గాప్రసాద్, ఎలిపే అన్నవరం, వడ్డి వరప్రసాద్, దడాల మావుళ్లకుమార్, పి.పృథ్వీసందీప్, దడాల నవీన్ కుమార్, దున్నా ప్రభ్వీప్రశాంత్, నక్కా రాంబాబులు మద్యం సేవించి గ్రామంలో అందరినీ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచామన్నారు. కాకినాడ ఒకటో స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్‌క్లాస్ మేజిస్ట్రేట్ హెచ్.వీరభద్రుడు ఒక్కొక్కరికి 24 గంటల చొప్పున జైలు శిక్ష విధించారన్నారు. శిక్ష పడిన 9 మంది ముద్దాయిలను కాకినాడ సబ్ జైలుకు తరలించినట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

సుబ్బారావుకు సత్కారం

అమలాపురం రూరల్: బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మూడోసారి నియమితులైన మోకా వెంకట సుబ్బారావును సినీ నటుడు, లయన్స్ క్లబ్ జోనల్ కార్యదర్శి గుర్రం రామకృష్ణారావు, బీజేపీ పట్టణ మాజీ అధ్యక్షుడు యర్రమెల్లి పాండు రంగారావులు బుధవారం ఆయన కార్యాలయంలో కలిసి సత్కరించారు.

మొగళ్లమూరులో రక్తదాన శిబిరం



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ అనురాధ

అల్లవరం: అమలాపురం ఎంపీ చింతా అనురాధ పుట్టినరోజు సందర్భంగా బుధవారం చింతా కృష్ణమూర్తి ఫౌండేషన్, అమలాపురం ఏరియా ఆస్పత్రిల సౌజన్యంతో మొగళ్లమూరులోని ఎంపీ కార్యాలయం వద్ద రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్తదాన శిబిరాన్ని ఎంపీ అనురాధ ప్రారంభించారు. శిబిరంలో 50 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ఈ సందర్భంగా రక్తదానం చేసినవారిని ఎంపీ అనురాధ, డీఎస్పీ అంబికాప్రసాద్‌లు అభినందించారు. కార్యక్రమంలో ఏపీ అగ్రిమిషన్ సభ్యులు జున్నూరి రామారావు, సర్పంచ్‌లు రాయుడు విష్ణు, సాధనాల వెంకటరావు, ఎంపీటీసీ సభ్యుడు మాకే కృష్ణమూర్తి, ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యం



పటవలలో గర్భిణులకు ఉచితంగా పౌష్టికాహార కిట్లను అందజేస్తున్న ఎంపీపీ రాయుడు సునీత తదితరులు

ఐ.పోలవరం: ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టిందని జెడ్పీటీసీ సభ్యుడు ముదునూరి సతీష్‌రాజు అన్నారు. మండలంలోని గుత్తినదీవిలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో 442 మందికి వైద్య సేవలందించి ఉచితంగా మందులను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లంకలపల్లి దుర్గాదేవి, తహసీల్దార్ ఝాన్సీ, రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షుడు ఢిల్లీ నారాయణ, మండల పార్టీ కన్వీనర్ పిన్నంరాజు వెంకటపతిరాజు కొండేపూడి కృపావరప్రసాద్, ఎంపీడీఓ డి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పలగుప్తం: మండలంలోని చల్లపల్లి సచివాలయం వద్ద సర్పంచ్ ఇసుకపట్ల జయమణి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. గ్రామాల్లో ముందుగా నిర్వహించిన సర్వే ఆధారంగా వైద్యాధికారులు 407 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి దంగేటి రాంబాబు, ఇసుకపట్ల రఘుబాబు, ఎంపీడీవో కె.వెంకటేశ్వర ప్రసాద్, ఈవోపీఆర్డీ కేఎస్ గౌరీకుమారి, డీటీ వైవీవీఎస్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

అమలాపురం రూరల్: మండలంలోని ఈదరపల్లి సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. శిబిరాన్ని జెడ్పీటీసీ సభ్యుడు పందిరి హరిరామ్‌గోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అడపా సుబ్రహ్మణ్యం, సొసైటీ అధ్యక్షుడు అడపాబాబులు, సర్పంచ్ రాయుడు వరలక్ష్మి, ఎంపీడీవో జెన్నాడ వెంకటేశ్వరరావు, కార్యదర్శి కోడూరి వెంకటేశ్వరావు, ఉప సర్పంచ్ పోలిశెట్టి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

తాళ్లరేవు: ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ రాయుడు సునీత కోరారు. బుధవారం మండలంలోని పటవల సచివాలయం వద్ద నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శిబిరంలో 250 మందిని పరీక్షించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గర్భిణులకు ఎంపీపీ సునీత చేతుల మీదుగా పౌష్టికాహార కిట్లను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పినపోతు చినకామేశ్వరరావు, ఎంపీడీఓ ఎం.అనుపమ, పంచాయతీ కార్యదర్శి జేవీ రమణమ్మ, మోహన్, ఎంపీటీసీ సభ్యురాలు తణుకు వరలక్ష్మి, వైఎస్సార్ సీపీ నాయకులు రాయుడు గంగాధర్, తణుకు సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఈదరలపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు శ్రీహరి తదితరులు



బోడసకుర్రులో రోగులకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యురాలు

అల్లవరం: మండలంలోని బోడసకుర్రు సచివాలయం-2 పరిధిలో సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. గోడిలంక పీహెచ్‌సీ వైద్యాధికారులు సుమ, స్పందన ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొనుకు బాపూజీ, గృహసారథుల మండల కన్వీనర్ తిక్కా ప్రసాద్, మట్టపర్తి షణ్ముఖరావు, తహసీల్దార్ సాంబశివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి విశ్వరూప్‌కు ఆహ్వానం



మంత్రి విశ్వరూప్‌కు దసరా మహోత్సవాల ఆహ్వాన పత్రిక అందజేస్తున్న మైనర్స్ పార్టీ సభ్యులు

అమలాపురం రూరల్: ఈ నెల 25న అమలాపురంలో జరిగే దసరా మహోత్సవాలకు రావాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్‌ను పట్టణంలోని గండు వీధికి చెందిన మైనర్స్ పార్టీ సభ్యులు ఆహ్వానించారు. బుధవారం భట్నవెల్లిలోని ఆయన నివాసంలో మంత్రి విశ్వరూప్‌ను మాజీ కౌన్సిలర్ మాడిపల్లి రాంబాబు, మైనర్స్ పార్టీ సభ్యులు సాధనాల సురేష్, తోట విస్సు, గండు మధు, మామిడిపల్లి శేషు, గోకరకొండ దొరబాబు, గండు సత్తిబాబు తదితరులు కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

ఫేక్ ఫోన్ కాల్స్‌కు స్పందించొద్దు

అమలాపురం టౌన్: 'అమ్మ ఒడి' పథకం ద్వారా డబ్బులు పడేలా చేస్తామంటూ ఫోన్ కాల్స్ వస్తున్నాయని, వాటికి ప్రజలెవరూ స్పందించొద్దని అమలాపురం మున్సిపల్ కమిషనర్ ఒమ్మి అయ్యప్పనాయుడు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. కొందరు అమ్మఒడి లబ్ధిదారులకు 9189202482, 9873692114, 8512079211 నెంబర్ల నుంచి ఫేక్ ఫోన్ కాల్స్ వస్తున్నట్లు గుర్తించామన్నారు. అమ్మ ఒడి సొమ్ములు రావాలంటే ఫోన్‌కు వచ్చే ఓటీపీ చెప్పాలని అడుగుతున్నారని, ఎట్టిపరిస్థితుల్లోనూ ఎవరికీ ఓటీపీలు చెప్పొద్దని సూచించారు. పట్టణ ప్రజలు ఇలాంటి ఫేక్ కాల్స్ విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు.

గ్రామ పంచాయతీ కార్యాలయం పి.మల్లవరం- తాళ్లరేవు మండలం

ఆ.సం. /2023 — తేది: 18-10-2023

టెండరు నోటీసు

కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం పి.మల్లవరం గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామ పంచాయతీ నిధులు మరియు 15 వ ఆర్థిక సంఘం నిధుల నుండి చేపట్టు ఈ దిగువ సూచించిన పనులు పూర్తి చేయుటకు ది.28-10-2023 వ తేదీన ఉదయం గం.10.30 ని.ల నుండి మధ్యాహ్నం గం.1.00 ల వరకు పంచాయతీ రాజ్, ఆర్ & బి మరియు పి.డబ్ల్యు.డి ప్రభుత్వ శాఖలలో రిజిస్టర్ కాబడిన కాంట్రాక్టర్ల చే సీల్డు టెండర్లు స్వీకరించబడి అదే రోజు మధ్యాహ్నం గం.2.00 లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. టెండరు షరతులు తదితర విషయములు గ్రామ పంచాయతీ కార్యాలయం పని వేళలలో అడిగి తెలుసుకోవచ్చును.

వ.సం.	పని పేరు	డిపాజిట్	అంచనాలు R.S.
1	పెద్దపేట కాలనీలో నేతల వెంకటరాజు ఇంటి నుండి దున్నా వరమాత్మ ఇంటి వరకు CC డ్రైన్ నిర్మాణం	7500	3,00,000
2	పెద్దపేట కాలనీలో కొప్పిశెట్టి సొహైల్ ఇంటి నుండి రొక్కం రాధ ఇంటి వరకు CC డ్రైన్ నిర్మాణం	7875	3,15,000
3	మామిళ్లపూడి అబ్బాయి గారి ఇంటి నుండి గంగిరెడ్డి కేశవరావు గారి ఇంటి వరకు CC డ్రైన్	6250	250000
4	ఉంగరాల వెంకటేశ్వరరావు ఇంటి నుండి ఉంగరాల చిన నారాయణ స్వామి ఇంటి వరకు CC డ్రైన్ నిర్మాణం	3203	1,50,000
5	[illegible] ఇంటి నుండి [illegible] గారి ఇంటి వరకు CC డ్రైన్ నిర్మాణం	3972	1,90,000
6	పి.మల్లవరం PWS స్కీమ్ నందు పంపు హౌస్ నిర్మాణం	9787	4,70,000
7	పి.మల్లవరం అసంపూర్తిగా వున్న PWS స్కీమ్ నందు పంపు హౌస్ నిర్మాణం పూర్తి చేయుటకు	3848	1,80,,000
8	పి.మల్లవరం గ్రామంలో R&B రోడ్డు నుండి ఆకాశం శ్రీరామచంద్రమూర్తి మకాం వరకు మెటల్ రోడ్డు బిట్-1 నిర్మాణం	9847	5,00,000
9	పి.మల్లవరం గ్రామంలో R&B రోడ్డు నుండి ఆకాశం శ్రీరామచంద్రమూర్తి మకాం వరకు మెటల్ రోడ్డు బిట్-2 నిర్మాణం	9847	5,00,000
10	పి.మల్లవరం గ్రామంలో R&B రోడ్డు నుండి ఆకాశం శ్రీరామచంద్రమూర్తి మకాం వరకు మెటల్ రోడ్డు బిట్-3 నిర్మాణం	9847	5,00,000
11	పి.మల్లవరం గ్రామంలో R&B రోడ్డు నుండి ఆకాశం శ్రీరామచంద్రమూర్తి మకాం వరకు మెటల్ రోడ్డు బిట్-4 నిర్మాణం	2813	1,50,000
12	పి.మల్లవరం గ్రామంలో చిట్టూరి రాఘవ మకాం నుండి పెన్మత్స చిన నారాయణ మకాం వరకు మెటల్ రోడ్డు బిట్ 1 నిర్మాణం	9847	5,00,000
13	పి.మల్లవరం గ్రామంలో చిట్టూరి రాఘవ మకాం నుండి పెన్మత్స చిన నారాయణ మకాం వరకు మెటల్ రోడ్డు బిట్-2 నిర్మాణం	9847	5,00,000
14	పి.మల్లవరం గ్రామంలో చిట్టూరి రాఘవ మకాం నుండి పెన్మత్స చిన నారాయణ మకాం వరకు మెటల్ రోడ్డు బిట్-3 నిర్మాణం	6832	3,35,000
15	పి.మల్లవరం గ్రామంలో ఉండ్రు అప్పారావు మకాం నుండి రాయుడు గోవిందు మకాం వరకు మెటల్ రోడ్డు నిర్మాణం	4028	2,85,000
16	గ్రామ పంచాయతీ కార్యాలయ అభివృద్ధి పనులు	10225	5,00,000
17	గ్రామ పంచాయతీ కార్యాలయం నందు ప్రహరీ గోడ నిర్మాణం	3888	1,85,000
18	ఆఫీసు ఉపయోగం నిమిత్తం కంప్యూటర్ మరియు విడి భాగములు(టేబుల్, ప్రింటర్ ఇంక్ కాట్రిడ్జ్ [illegible]) సప్లయి కొరకు		

గమనిక: (1) ది. 25-10-2023 వ తేదీ సాయంత్రం గం.5.00ల వరకు షెడ్యూల్ 'A' దరఖాస్తులు తీసుకోబడును. దరఖాస్తుతో డిపాజిట్ చెక్కు రూపంలో SBI [illegible] బ్రాంచ్ కాకినాడ [illegible] జత పరచవలెను. (2) ది. 26-10-2023 వ తేదీ ఉదయం గం.10.30 ని. నుండి సాయంత్రం గం.5.00ల వరకు షెడ్యూల్ 'A' ఇవ్వబడును. (3) టెండర్లు వేయు వారు స్వయంగా టెండరు డిపాజిట్ వారి పేరున తీసి సమర్పించవలెను. వారే స్వయంగా టెండర్ సమర్పించవలెను. (4) టెండర్లు ఏ కారణము చేతనైనను రద్దు చేయుటకు గాని వాయిదా వేయుటకు గాని పంచాయతీ కార్యదర్శి వారికి అధికారము కలదు. (5) పంచాయతీ నిధుల నిల్వలను బట్టి ప్రాధాన్యత క్రమంలో చెల్లింపులు జరుపబడును.

సం. దున్నా సత్యనారాయణ, సర్పంచ్, గ్రామ పంచాయతీ, పి.మల్లవరం, తాళ్లరేవు మండలం, కాకినాడ జిల్లా

సం. ఎస్.వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ, పి.మల్లవరం, తాళ్లరేవు మండలం, కాకినాడ జిల్లా

గ్రామ పంచాయితీ కార్యాలయం, భట్నవిల్లి

ఐ.క.నెం. 4/2023 — ది.18-10-2023

టెండర్ నోటీసు

డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మండలం భట్నవిల్లి గ్రామ పంచాయతీ పరిధిలో [illegible] పనులు చేయుటకు గాను పంచాయతీ కార్యదర్శి [illegible] పంచాయతీ రిజిస్ట్రేషన్ కాంట్రాక్టర్ల నుండి ది.27-10-2023 వ తేదీన సీలు వేసిన టెండర్లు మధ్యాహ్నం 1.00 గం॥ల వరకు స్వీకరించబడి అదే రోజు మధ్యాహ్నం 3.00 గం॥లకు [illegible] టెండరుదారుల సమక్షంలో టెండరు తెరువబడును. [illegible] కార్యాలయం పనివేళలలో తెలుసుకొనవచ్చును. గ్రామపంచాయతీ నిధుల నిల్వలను బట్టి పేమెంటు చెల్లించబడును.

వ.నెం.	పని పేరు	మెమ్యాలు అంచనా	చెల్లించవలసిన 2 1/2 శాతం ధరావత్తు	రిమార్కులు
1.	పి.హెచ్.సి హెల్త్ సెంటర్ అభివృద్ధి చేయుటకు	5.00 లక్షలు	12,500-00	
2.	[illegible] గ్రావెల్ రోడ్డు వేయుటకు	4.00 లక్షలు	10,000-00	
3.	[illegible] ఇంటి వద్ద నుండి [illegible] గారి ఇంటి వరకు సి.సి. రోడ్డు వేయుటకు	5.00 లక్షలు	12,500-00	
4.	[illegible] గారి ఇంటి వద్ద నుండి [illegible] గారి ఇంటి వరకు సి.సి.రోడ్డు వేయుటకు	5.00 లక్షలు	12,500-00	
5.	[illegible] నుండి [illegible] సి.సి.రోడ్డు వేయుట	5.00 లక్షలు	12,500-00	
6.	216 [illegible] నుండి [illegible] ఇంటి వరకు సి.సి.రోడ్డు వేయుటకు	5.00 లక్షలు	12,[illegible]-00	
7.	216 [illegible] రోడ్డు నుండి పంచాయతీ [illegible] రోడ్డు [illegible] వేయుటకు	2.00 లక్షలు	5,000-00	

కె.సత్యబాబు కార్యదర్శి, భట్నవిల్లి గ్రామపంచాయితీ, అమలాపురం మండలం

సంక్షేమ పథకాలతో ఇంటింటా వెలుగులు

- మంత్రి తనయుడు పినిపే శ్రీకాంత్
- కొమరగిరిపట్నంలో గడప గడపకూ మన ప్రభుత్వం



కొమరగిరిపట్నంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్న శ్రీకాంత్

అల్లవరం: ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ఇంటింటా వెలుగులు నిండుతున్నాయని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ తనయుడు శ్రీకాంత్ అన్నారు. కొమరిగిరిపట్నంలో బుధవారం ఆయన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు కలిగిన లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు, గృహసారథుల మండల కన్వీనర్ తిక్కా ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు కొనుకు బాపూజీ, సర్పంచ్ రాకాపు విజయలక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు పెచ్చెట్టి వెంకటేశ్వరరావు, సొసైటీ చైర్మన్లు గుర్రం బాబులు, అల్లూరి సురేష్‌రాజు, గ్రామ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కడలి లక్ష్మణరావు, కొనుకు బాబూరావు, బొంతు సత్యనారాయణ, టీఏసీ మెంబర్ కుడుపూడి శ్రీను, పిండి మధు, పిండి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు సహాయం మంజూరు

యానాం: సముద్రం, గోదావరిలో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తూ మృతి చెందిన 11 మంది మత్స్యకారుల కుటుంబాలకు పుదుచ్చేరి ప్రభుత్వం ఆర్థిక సహాయం మంజూరు చేసిందని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ బుధవారం తెలిపారు. వారంతా మృతి చెంది పదేళ్లైనా ఎలాంటి సాయం అందకపోవడంతో తాను బాధిత కుటుంబాల పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానన్నారు. ఈ నేపథ్యంలో ఒక్కో కుటుంబానికి రూ.2 లక్షల చొప్పున మొత్తంగా రూ.22 లక్షలు మంజూరైందన్నారు. ఆ సొమ్ము నేరుగా బాధిత కుటుంబీకుల బ్యాంకు ఖాతాలకు జమవుతుందన్నారు.

శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానం - అంతర్వేది

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము - దేవదాయ ధర్మదాయశాఖ

సఖినేటిపల్లి మండలం, డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఫోన్: 8919801289

టెండర్ కమ్ బహిరంగ వేలం ప్రకటన

R.C. No. A1/21/2023, Dated: 18-10-2023

అంతర్వేది గ్రామములో వేంచేసియున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానమునందు శ్రీస్వామి వారికి భక్తులు సమర్పించు కొబ్బరికాయలలో సగభాగము ప్రోగుచేసుకొనే లైసెన్స్‌హక్కు నిమిత్తం ఒక సంవత్సర కాలమునకు టెండర్ బహిరంగ వేలము మరియు అంతర్వేది గ్రామము నందుగల భూములను 3సం॥రముల కాలమునకు అనగా 2023-2024 నుండి 2025-2026 వరకు భూమి సాగుచేసుకొనే కౌలు హక్కునకు బహిరంగ వేలము ది.30-10-2023 వ తేదీ ఉదయం గం॥11లకు నిర్వహించబడును. ఆసక్తిగలవారు షరతులకు లోబడి పాల్గొనవలసినదిగాను కోరుచున్నాము.

వ.నెం.	పని వివరము	కాలపరిమితి	ధరావత్తు	టెండరు షెడ్యూలుఖరీదు	రిమార్కు
1.	శ్రీస్వామివారికి భక్తులు సమర్పించు కొబ్బరి కాయలలో సగ భాగము ప్రోగుచేసుకొనే హక్కు నిమిత్తము	1-12-2023 నుండి 30-11-2024 వరకు	50,000.00	1,000.00	

వ.నెం.	వివరము	సర్వే నెం.	విస్తీర్ణం		రిమార్కు
2.	అంతర్వేది గ్రామములోగల మెరక భూమి	1155/1, 1156/1	య. 03.66సెం.		శ్రీస్వామివారి ఆలయం వద్ద మధ్యాహ్నం 12 గం॥ల నుండి బహిరంగ వేలం
		1155/1, 1156/1	య. 02.66సెం.		
		1155/1, 1156/1	య. 03.28సెం.		

సదరు పైన వివరించిన టెండర్లకు ఈ క్రింది విధముగా సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

1. టెండరు షెడ్యూలు ఖరీదు : రూ.1,000/-లు
2. టెండరు షెడ్యూళ్ళు అమ్మకము : ది.25-10-2023 నుండి ది.30-10-2023 వ తేది ఉదయం గం॥10-00 ల వరకు
3. టెండర్లు స్వీకరణ : ది.30-10-2023 వ తేది ఉదయం గం॥ 10-30 ని॥ల వరకు
4. టెండర్ తెరచుట : ది.30-10-2023 వ తేది ఉదయం గం॥ 11-00 లకు
5. బహిరంగ వేలము : ది.30-10-2023 వ తేది ఉదయం గం॥ 11-30 ల నుండి

సదరు టెండరు షెడ్యూల్‌లో నిర్దేశించిన ధరావత్తు డి.డి.ని గాని, నగదుగా గాని చెల్లించి రశీదు జతపేసి స్వయముగా టెండరు దాఖలు చేయవలెను. పాట ఖరారు అయిన వెంటనే ఒక సంవత్సరం పాట సొమ్ము చెల్లించవలెను. ఇతర వివరములు దేవస్థానం కార్యాలయము పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును. సదరు టెండర్లు ఖరారు చేయుటకుగాని, వాయిదా వేయుటకుగాని, టెండరు తిరస్కరించుటకుగాని దేవదాయ ధర్మదాయశాఖ వారికి అధికారము కలదు.

అంతర్వేది, తేది. 18-10-2023

శ్రీరాజా కలిదిండి కుమార రామ గోపాల రాజా బహద్దూర్, ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ & ఛైర్మన్

వి. సత్యనారాయణ, B.A.,B.L., అసిస్టెంట్ కమిషనర్ & ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్